RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 గురువారం01 ఆగస్టు2024

Digital Edition




## రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడు

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**

తెలంగాణ అసెంబ్లీ సమవేశాలు కొనసాగుతున్నాయి.అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఏకవచనంతో సంబోధించడంపై అధికార పక్ష ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. కేటీఆర్ తన మాటలను వెనక్కి తీసుకున్నారు. రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, 18 ఏళ్ల నుంచి తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కానీ.. గత పదేళ్లుగా మా మధ్య సత్సంబంధాలు దెబ్బతిన్నాయని, చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన అదృష్టవంతుడు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయితే.. ఇదిలా ఉంటే.. గత పది సంవత్సరాల్లో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఆయన సెటైర్ వేశారు.



## ప్రజలను తప్పుదోవపట్టించేందుకు...

### కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు ధ్వజం



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

:శాసన సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆరెస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన విమర్శలపై బీఆరెస్ పార్టీ రాజకీయ రాద్ధాంతం చేసి లబ్ధి పొందాలని చూస్తుందని కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు మామిడాల యశస్వినిరెడ్డి, పర్ణిక, రాగమయిలు విమర్శించారు. సభా వాయిదా అనంతరం వారు మాట్లాడుతూ సభలో మా పార్టీ నుంచి కూడా ఇద్దరు మహిళా మంత్రులు..మేం ఎమ్మెల్యేలుగా ఉన్నామని, సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసి బీఆరెస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డిని, సునితా లక్ష్మారెడ్డిని అవమానిస్తు ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాని సభను ప్రజలను తప్పుదోవపట్టించేందుకు, రాజకీయ రాద్ధంతం చేసేందుకే సబితా, సునీతలు, బీఆరెస్ ఎమ్మెల్యేలు సీఎంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆరెస్ మహిళా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మా వంటి కొత్త మహిళా ఎమ్మెల్యేలకు ఆదర్శంగా ఉండాలన్నారు. నిజానికి సబిత, సునితలను కాంగ్రెస్ పార్టీనే, మంత్రులుగా చేసిందని, చేవెళ్ల చెల్లెమ్మ అంటూ వైఎస్ ఎంతో గౌరవించారన్నారు. మొన్న మా మహిళా మంత్రి సీతక్కను బీఆరెస్ ఎమ్మెల్యేలు అవమానించేలా మాట్లాడితే మేం దాన్ని సభా వాగ్వివాదంలో భాగంగానే చూశామే తప్పా రాజకీయం చేయలేదన్నారు. గత పది సంవత్సరాలు అధికారం సాగించిన కాలంలో బీఆరెస్ నేతలు మహిళల పట్ల అనుసరించిన వైఖరి అందరికి తెలిసిందేనన్నారు.

## కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ఒకే వేదికపై ఇండియా కూటమి

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**




కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ఒకే వేదికపై ఇండియా కూటమి

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యులు బుధవారం ఒకే వేదికపైకి వచ్చారు. కేజ్రీవాల్‌ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో ఒక సభ నిర్వహించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యులు బుధవారం ఒకే వేదికపైకి వచ్చారు. కేజ్రీవాల్‌ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో ఒక సభ నిర్వహించారు. ఇందులో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలందరూ పాల్గొన్నారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఆరోగ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రమాదంలోకి నెడుతున్నదని మండిపడ్డారు. ఢిల్లీలో నిరసనలకు కేంద్ర స్థానమైన జంతర్‌మంతర్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సభను ఏర్పాటు చేసింది. కేజ్రీవాల్‌కు సంఘీభావం తెలిపిన ఇండియా కూటమి నేతలు.. కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో ఐక్యంగా ఉంటామని ప్రకటించాయి.

## ఉదయం 6 గంటలకే పెన్షన్లు పంపిణీ

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**



ఆగస్టు 1వ తేదీ ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు నెలకు 64.82 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కోసం రూ. 2,737 కోట్లు విడుదల చేశామని చెప్పారు. ఆగస్టు 1వ తేదీనే 96 శాతం, 2వ తేదీతో 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు.

ఈ సారి పెన్షన్లు పంపిణీలో జిల్లా కలెక్టర్లు పాల్గొనాలని నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ ఆదేశాలు అనుగుణంగా పెన్షన్లు పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. పెన్షన్లు పంపిణీ ఎవరైనా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎస్ స్పష్టం చేశారు. గత నెలలో పెన్షన్లు పంపిణీ ఏర్పడిన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా, సిఎం చంద్రబాబు ఈ నెల కూడా స్వయంగా పెన్షన్ లు పంపిణీ చేయనున్నారు. మడకశిరలోని లబ్దిదారులకు స్వయంగా పింఛన్ లు అందజేసి, వారిని ముచ్చటించనున్నారు..

## గతంలో శాసనసభ సభ్యత్వాలు రద్దు చేయలేదా?



**మన సాక్షి గొంతుక డెస్క్**

కొందరు ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. గతంలో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సంపత్ కుమార్ శాసనసభ సభ్యత్వాలు రద్దు చేయలేదా? అని ప్రశ్నించారు. "గతంలో కొన్ని సంప్రదాయాలు నెలకొల్పారు. నన్ను ఏ రోజూ అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు. నా దగ్గరకు 10మంది భారాస ఎమ్మెల్యేలు వచ్చి కలిసి వెళ్లారు" అని రేవంత్రెడ్డి తెలిపారు. తెలంగాణ శాసనసభ గురువారానికి వాయిదా పడిన తర్వాత రేవంత్రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు."సబితా ఇంద్రారెడ్డి మోసం అనే పదానికి భట్టి విక్రమార్క స్పష్టంగా సభలో చెప్పారు. సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్తే నాపై రెండు కేసులు పెట్టారు. భారాసలోకి వెళ్లిన సునీతా లక్ష్మారెడ్డి నాపై ఉన్న కేసులు కూడా తీయించలేదు. నేను సబితా ఇంద్రారెడ్డి పేరు ఎక్కడా తీయలేదు. ఆమెను సొంత అక్కలా భావించా"సబితా ఇంద్రారెడ్డి మోసం అనే పదానికి భట్టి విక్రమార్కస్పష్టంగా సభలో చెప్పారు. సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్తే నాపై రెండు కేసులు పెట్టారు. భారాసలోకి వెళ్లిన సునీతా లక్ష్మారెడ్డి నాపై ఉన్న కేసులు కూడా తీయించలేదు. నేను సబితా ఇంద్రారెడ్డి పేరు ఎక్కడా తీయలేదు. ఆమెను సొంత అక్కలా భావించా. నన్ను కాంగ్రెస్లోకి ఆహ్వానించి.. ఆమె భారాసలోకి వెళ్లారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ తీసుకో నేను పనిచేస్తా అని చెప్పి.. టికెట్ రాగానే సబిత భారాసలోకి వెళ్లారు. జగదీశ్డి గంటా 10 నిమిషాలు మాట్లాడారు. కేటీఆర్, హరీశ్రావు, జగదీశ్డిలు మొత్తం 6గంటలు మాట్లాడారు. సబితకు మాట్లాడే అవకాశం ఇచ్చాం. ఆమె వ్యక్తిగత ప్రస్తావన తెస్తే.. మిగిలినది నేను చెప్పా. కేసీఆర్, హరీశ్రావు సభకు ఎందుకు దుమ్మా కొట్టారు. సబితా ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా కేసీఆర్, హరీశ్రావు అండగా నిలవాలి. సభలో గందరగోళం చేసేందుకే కేటీఆర్ సభకు వస్తున్నారు.

# రైతు రుణం తీర్చిన కాంగ్రెస్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల రమేష్ రెడ్డి.
మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో జనగామ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా రమేష్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ హామీలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి, రైతు రుణం తీర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అలాగే జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారథ్యంలో జనగామ జిల్లాను మరింత అభివృద్ధి చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు పరుస్తుందని, త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కాబోతున్నాయని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని అన్నారు.

# బుర్ర మల్లేశం రాష్ట్ర అధ్యక్షులుగా నామినేషన్

మద్దతుగా తరలిన బచ్చన్నపేట పద్మశాలి నాయకులు
మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన పద్మశాలి నాయకులు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా పలువురు నాయకులు బుధవారం హైదరాబాద్ తరలి వెళ్లారు,ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు చెందిన బుర్ర మల్లేశం రాష్ట్ర అధ్యక్షులుగా నామినేషన్ వేసినందుకు ఆయనకు మద్దతుగా తరలి వెళ్లామన్నారు , ఆయన గెలుపు తధ్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు మంగళంపల్లి కృష్ణమూర్తి ,మచ్చ నరేందర్ ,భే తి కృష్ణమూర్తి ,గుండా కేశవులు వల్లాల రాములు ,కుంద హరికృష్ణ ,లింగం పాండు, బిక్షపతి, పలువురు పాల్గొన్నారు.

# టిజెయు ఆధ్వర్యంలో నారి శక్తి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

## కృతజ్ఞతలు తెలిపిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్రాంరెడ్డి



జులై 31 మన సాక్షి గొంతుకయాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హోటల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నారీ శక్తి అవార్డు గ్రహీత,కంది శశిధర్ ఫౌండేషన్ చైర్మన్,టీజేయూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ కంది చంద్రకళ రెడ్డికి నారీ శక్తి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గా,టీజేయూ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వారు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు,వారికి టీజేయూ యాదాద్రి జిల్లా తరుపున శుభాకాంక్షలు తెలిపారు,నారీ శక్తి అవార్డుకి ఎంపిక కావడం అంత మాములు విషయం కాదు అని నాంచారి పేట గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు,అక్కా అని పిలిస్తే నేను వున్నా అని భరోసా ఇస్తూ ఎంతో మందికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు, బియ్యం,నగదును వారికి తోచినంత సాయం అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొంటున్న కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి దంపతులు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు,నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ టీజేయూ ఆధ్వర్యంలో నాకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా కి మరియు జిల్లా కమిటి సభ్యులకు,వివిధ మండలాల నుంచి విచ్చేసిన టీ జే యూ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,మహమ్మద్ యూసుఫ్,మొహమ్మద్ రహమాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి సత్తి రెడ్డి,మహేష్,పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ లు,ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఆలేరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు,గుండాల మండల అధ్యక్షులు నరేష్,తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, మోటకొండూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,రాజాపేట అధ్యక్షులు శ్రీనివాస్,అడ్డగూడూర్ మండల అధ్యక్షులు సుధాకర్,గుండాల మండలం కార్యదర్శి హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలు ఆధ్వర్యంలో సెక్రటరీ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం

మనసాక్షి గొంతుక/మొయినాబాద్ రూరల్

మొయినాబాద్ మండలం లోని చిన్నమంగళారం గ్రామ సెక్రటరీ మహేందర్ ఇతర గ్రామానికి బదిలీ అయినందున మహేందర్ ని గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది రాములు మాట్లాడుతూ గ్రామా ప్రజలు అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆత్మ విశ్వాసం-దివ్య ఔషధం

మనిషికి మాట ప్రకృతి ఇచ్చిన వరం
మానవ ఔన్నాత్యానికి అన్ని వనరులు పుష్కలంగా ఉన్న
అనుకున్నది సాధించ లేక మనిషి సతమతమవుతున్నాడు

తనపైతనకు
'నమ్మకం' లేక నేను చేయగలనన్న
ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది

ప్రతిభ వుండి ఆత్మవిశ్వాసం అంతరిస్తే ఏ రంగంలో మనిషి రాణించలేడు

ఆత్మవిశ్వాసం అనేది మనిషికి
దివ్య ఔషధంగా పనిచేస్తుంది
దృఢమైన సంకల్పం ఉంటే దేన్నైనా
సాధించగలం

జాతి వివక్షకు వ్యతిరేకంగా
జీవితమంతా పోరాటం చేసిన
నెల్సన్ మండెలా
స్ఫూర్తిని తీసుకోవాలి

ఏపనైనా సాధించే వరకు అది అసాధ్యం అనిపిస్తుంది

సాధన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా......
అలవాటైతె విషమే ఐనా హాయిగా
తాగుట సాధ్యంరా......

సుఖ దుఃఖాలకు నిలయం దేహం కాల సర్పమును మెడలో దాల్చి
పూలమాలగా తలచ వచ్చురా
ఏకాగ్రతతో ధ్యానం
చేసి లోకేశ్వరున్నే చేరవచ్చురా
అన్న సినీ కవి వాఖ్య
'మనకు స్ఫూర్తి కావాలి'

మన మీధ మనకు అవగాహన విశ్వాసం ఉండాలి

ఓటమి విజయానికి మెట్టు అన్న శ్రీకృష్ణుని సందేశం మనకు బాట కావాలి
ఓటమికి కుంగకుండ నీలో నీవు ప్రశ్నించుకో....తప్పులను సరిచేసుకోవిజయుడిగా నిలిచిపో...

నేటి యువత అపజయాన్ని
తట్టుకోలేక ప్రాణాలు వదులుతున్నారు కన్నవారికి శోకాలు మిగులుస్తున్నారు
మానవ జన్మ అపురూపం....
ఏదైనా సాధించేందుకే
దైవం ఈశరీరాన్ని ఇచ్చాడు

పాండవులు ఆత్మవిశ్వాసంతో అరణ్య అజ్ఞాతవాసాలను పూర్తి
చేసి విజయం సాధించారు

మనసులో తప్పుడు ఆలోచనలు ఉండకూడదు గొప్ప పనులు చేసినవారిని ఆదర్శంగా తీసుకో
మహాశయుల విజయ గాథలు
'మనకు స్ఫూర్తి' కావాలి....

ఎప్పటికీ ముందు వరుసలో కూర్చో
వేదిక పైకి ఎక్కి
చక్కగా మాట్లాడు ...పని మీద ధ్యాస ఆత్మవిశ్వాసానికి
ఆలంభణ ఆత్మవిశ్వాసం
విజయానికి
సోపానం....ఆత్మవిశ్వాసం
అనేది మహాద్భుతమైన గుణం
సందేహాలు వద్దు సంకల్పం ముద్దు
విజయాలే నీహద్దు
ఆత్మనిర్భరమే హద్దుగా
ఆశయాల సాధనకు తనమీద తనకు నమ్మకం ఉండాలి శక్తి సామర్థ్యం శోధనా సాధనలే
ఆత్మ విశ్వాసానికి ఆయువుపట్టు

పట్టుదల విశ్వసనీయత అంకితభావం విజయాల సాధనకు
బాట కావాలి ఆశ ఆశయాల
సాధనకై చేసే కృషి సంకల్ప%శీ
%శక్తి సామర్థ్యాలే
నీ కార్యాచరణ ప్రణాళిక కావాలి
అపజయాలు అనుభవాలే
భవిష్యత్ విజయాలకు పునాది కావాలి

ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
అభివృద్ధి పథంలో పయనించాలి
మనిషి జీవితం పోరాటాల మయం
ఏది తనంత తానై ధరి చేరదు
శోధించాలి సాధించాలి

సహనం,సంఘీభావం,
సేవాభావం,సమన్వయం,సౌభ్రాతృత్వం,సమానత్వం,సమైక్యత,సామాజిక,సమరసత,ప్రగతిశీలత
జీవిత లక్ష్యం కావాలి .....

శాంతి,మమత,మానవీయత
జీవన శైలి కావాలి.....

పోలికలు వద్దు,ప్రేరణయే హద్దు
పరుల హితమే నీఅభిమతమైతె
అవహేళనలు ఆందోళనలు
అంతమై మనోప్రశాంతత
సంపదౌతది......

త్యాగం,తెగింపు,కర్తవ్య నిష్టతో,జీవితాన్ని పూల
బాటగా మార్చుకో....

నిరాశ నిస్పృహలు విడనాడు
ఆశయాల సాధనే నీ జీవిత లక్ష్యం
కావాలి........

**నేదునూరి కనకయ్య**

అధ్యక్షులు(తెలంగాణ వికాస వేదిక
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక



తెలంగాణ ఎకనామిక్ ఫోరం)
కరీంనగర్ ఫోన్ : 9440245771

# బియ్యం అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి, తరిగొప్పుల**



తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన మామిడాల బుచ్చయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అదే గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూత్ అధ్యక్షులు అంకం రాజు ఆ కుటుంబానికి తన ప్రగడ సానుభూతిని వ్యక్తం చేసి, పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుప్ రాజు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేయూ జిల్లా కార్యదర్శి రహమాన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు

జులై 31 మన సాక్షి గొంతుకయాదాద్రి భువనగిరి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి రహమాన్ పుట్టిన రోజు వేడుకలు భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హొటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఆత్మకూరు మండల టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు శాలువతో టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ శాలువతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# నారీ శక్తి అవార్డు గ్రహీత చంద్రకళ రెడ్డిని సన్మానించిన టీజేయూ

**ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు**

జులై 31 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ ఎం టీజేయు మండల కమిటీ తరఫున

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హొటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమానికి టీ జే యూ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు హాజరై నారీ శక్తి అవార్డు గ్రహీత కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నారీ శక్తి అవార్డు గ్రహీత,కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి కి ఆత్మకూరు మండల టీ జే యూ తరుపున శుభాకాంక్షలు తెలిపారు,జిల్లాలోని మహిళా లోకానికి కంది చంద్రకళ రెడ్డి ఒక ఆదర్శం అని అన్నారు,కంది చంద్రకళ రెడ్డి దంపతులు ఇలాగే వారి సేవలు పేద ప్రజలకు నిరంతరం అందించాలని కోరారు .



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం

**మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**- జీవో 58,59 ప్రకారం భూ స్థల పట్టాల రెగ్యులరైజేషన్**

**- పాపన్నపేట మండలం లో 75 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణి**

**-**

**మన సాక్షి గొంతుక న్యూస్ పాపన్నపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని.. పేద పక్షం వైపు కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండలం లోని 75 %స్త్ర%మంది లబ్ధిదారులకు జీవో 58, 59 లో రెగ్యులరైజేషన్ చేసి స్థల పట్టాలను అందజేశారు. తాసిల్దార్ లక్ష్మణ్ బాబు. జిల్లా అధికార ప్రతినిధి. శ్రీకాంత్ అప్ప. జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ కలిమియా నిటలాక్షప్ప,వల్లందేసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

**కళ్యాణ లక్ష్మి పేదింటి ప్రజలకు వరం**

**పాపన్నపేట మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత**

**నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్**

**మన సాక్షి గొంతుక న్యూస్ పాపన్నపేట**

కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరమని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు

బుధవారం పాపన్నపేట మండలంలోని నార్సింగ్ గ్రామంలోనీ తుల్జా భవాని ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు



## ముఖ్యమంత్రితో ప్రమోషన్లు పొందిన టీచర్ల సమావేశానికి ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మన సాక్షి గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి**



స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బుదవారం విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.

సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారని , జిల్లాలో ప్రమోషన్లు పొందిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసే సమావేశానికి హాజరవడం కోసం ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.

జిల్లాలో పాఠశాల విద్య శాఖలో 640 మంది,
సోషల్ వెల్ఫేర్ లో 13 మంది,
ట్రైబల్ వెల్ఫేర్ లో 43 మంది,
మైనార్టీ వెల్ఫేర్ లో 03 ,
బీసీ వెల్ఫేర్ లో 33 మంది
మొత్తం 732 మందికి టీచర్లకు ప్రమోషన్స్ వచ్చాయన్నారు.

జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని, వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, హైదరాబాద్ కు తరలి వెళ్లే ఉపాధ్యాయులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన పాయింట్ల వద్ద ఉదయం 8: 30 వరకు ఉండాలని,9 గంటల నుంచి బస్సులు బయలుదేరాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఆర్టీసీ అధికారులు,గురుకుల సొసైటీల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సర్వసాధారణం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వృత్తిగా కాకుండా సేవా భావంతో పశుసంవర్ధక శాఖ అధికారిగా విజయ శేఖర్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు

మన సాక్షి గొంతుక/ న్యూస్ మెదక్ ప్రతినిధి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత ,అధికారుల మన్ననలు పొందినప్పుడే తను చేసిన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ పట్టణం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బుదవారం జులై 31 నాడు ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో సహకరించిన ఉద్యోగులు సంఘాలు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు , జెడ్పిసి ఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,జిల్లా అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

